ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 08.08.2024 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. హైదరాబాద్ లో టెక్నాలజీ డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటు చేయడానికి అంతర్జాతీయ సంస్థ ఛార్లెస్ స్క్వాబ్ కంపెనీ సంసిద్ధత వ్యక్తం చేసింది.
2. కృష్ణా పరీవాహక ప్రాంతాల్లో నీటి కొరత ఏర్పడితే సీతారామ ప్రాజెక్టు ద్వారా నీరు అందిస్తామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు.
3. భారతీయ రిజర్వ్ బ్యాంకు వరుసగా 9వ సారి కీలక వడ్డీ రేట్లను యధాతథంగా కొనసాగించడానికి నిర్ణయం తీసుకుంది.
4. గ్రామ పంచాయితీలకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదాలను తమ ప్రభుత్వం సరి చేసుకుంటూ వస్తోందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి అనసూయ సీతక్క చెప్పారు.

---------

**పెట్టుబడులు**

హైదరాబాద్ లో టెక్నాలజీ డెవెలప్ మెంట్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ఆర్థిక సేవారంగంలో అంతర్జాతీయంగా పేరుపొందిన చార్లెస్ స్క్వాబ్ కంపెనీ ప్రకటించింది. అమెరికా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి శ్రీధర్బాబుతో డల్లాస్ లో ఈ కంపెనీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ లు డెన్నిస్ హోవార్డ్, రామ బొక్కా నేతృత్వంలోని ప్రతినిధులతో చర్చలు జరిపారు. సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం తగిన సహకారాలు అందిస్తుందని , కంపెనీ కార్యకలాపాలను వేగవంతం చేసేందుకు అవసరమైన మార్గదర్శనం చేస్తామని ముఖ్యమంత్రి

హామీ ఇచ్చారు. తదుపరి కార్యాచరణ కోసం తమ ప్రతినిధి బృందం హైదరాబాద్ సందర్శిస్తుందని ఆ సంస్థ తెలిపింది.

సీఎంవో

**<u>పొంగులేటి</u>**

కృష్ణా పరివాహక ప్రాంతాల్లో నీటి కొరత ఏర్పడితే సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగు నీరు అందిస్తామని రాష్ట్ర రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చెప్పారు. ఖమ్మం జిల్లాలోని పాలేరు రిజర్వాయర్ నుంచి నాగార్జు సాగర్ జలాలను మంత్రి ఈ ఉదయం విడుదల చేశారు. రాష్ట్రంలోని 2.55 లక్షలు ఎకరాలు , ఆంధ్రలో 1.25 లక్షల ఎకరాలకు సాగర్ నీరు అందుతోందన్నారు. కాగా, సీతారామ ఏన్కూరు లింక్ కెనాల్ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే గోదావరి జలాలతో వైరా, మధిర, సత్తుపల్లి నియోజకవర్గాల రైతులు ప్రయోజనం పొందుతారు.

పీటీసీ...ఖమ్మం

**<u>ప్రాజెక్టు...తుమ్మల</u>**

ఖమ్మం జిల్లా అశ్వారావుపేట మండలంలోని రెండు తెలుగు రాష్ట్రాల ఉమ్మడి ప్రాజెక్టు పెద్దవాగు ప్రాజెక్టు గేట్లను మూడు నుంచి అరుకు పెంచుతూ పునర్నిర్మించాలని వ్యయసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గోదావరి యాజమాన్య బోర్డు చైర్మన్ ఎంకే సిన్హాను కోరారు. దీనివల్ల 80 క్యూసెక్కుల నీరు దిగువకు సులువుగా వెళ్లేందుకు వీలుంటుందని తెలిపారు.కాగా , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెంలో నిర్మించిన సీతారామ ప్రాజెక్టును ఈ నెల 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని మంత్రి తెలిపారు.

డెస్క్

## RBI-POLICY (EARLY)

భారతీయ రిజర్వ్ బ్యాంకు వరుసగా 9వ సారి కీలక వడ్డీ రేట్లను యధాతధంగా

కొనసాగించడానికి నిర్ణయం తీసుకుంది. ఈ ఆర్థిక సంవత్సరానికి ప్రకటించిన ద్వైమాసిక ద్రవ్య పరపతి విధానం రెపో రేటును 6.5 శాతం వద్ద కొనసాగించాలని నిర్ణయించినట్లు ఆర్ బి ఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ ప్రకటించారు. దీంతోపాటు స్టాండింగ్ డిపాజిట్ ఫెసిలిటీ – ఎస్ డి పి రేట్ 6.25 శాతం వద్ద, మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ రేటు 6.7 శాతం వద్ద కొనసాగించాలని నిర్ణయించారు. కాగా ఆర్బీఐ ద్రవ్యవిధాన కమిటీ ఈ నెల 6, 7, 8 తేదీలలో సమావేశమైంది. తదుపరి సమావేశం అక్టోబర్ 7 నుంచి 9 వ తేదీ దాకా జరగనున్నది.

\- ఎస్ ఎస్ డి

**<u>రక్షణ గోడ</u>**

నాగార్జున బ్యాక్ వాటర్ వద్ద నిర్మాణంలో ఉన్న సుంకిశాల ఎత్తిపోతల పథకం లో భాగంగా నిర్మించిన రక్షణ గోడ ఒక్కసారిగా కుప్పకూలింది. అక్కడ సొరంగాల్లోకి నాగార్జున సాగర్ జలాలు రాకుండా నిర్మిస్తున్న ఈ గోడ ఈనెల 1వ కూలిపోయిందని అధికారులు తెలిపారుయ. అది కార్మికులు షిఫ్ట్ మారే సమయంలో కావడంతో పెను ప్రమాదం తప్పింది. రక్షణ గోడ కూలడం వల్ల నిర్మాణ ప్రాంతంతో పాటు ఒక భారీ క్రేన్ , ట్రిప్పర్ ఇతర సామగ్రి అంతా కూడా సాగర్ జలాలలో మునిగిపోయాయి.

పిటిసి, నల్గొండ

**<u>కిషన్ రెడ్డి</u>**

దేశ ఆర్థిక రంగంలో గనులు కీలక పాత్ర పోషిస్తున్నాయని , భవిష్యత్తులో ఈ రంగంలో మరింత స్వయం సమృద్ధి సాధించేందుకు కృషి చేయవలసి ఉందని ఆ శాఖ కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. 25 సంక్లిష్ట ఖనిజాలపై కేంద్ర ప్రభుత్వం కస్టమ్స్ సుంకం తగ్గించిందని, ఫలితంగా ఖనిజాల శుద్ధి మెరుగుపడుతుందని నిన్న జరిగిన కార్యక్రమంలో చెప్పారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో పెట్టుకుని గనుల తవ్వకం చేపట్టాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని మైనింగ్ పరిశ్రమ ప్రతినిధులకు ఆయన సూచించారు. నిబంధలనకు అనుగుణంగా గనులు తవ్వకాలు నిర్వహించిన

సంస్థలకు మంత్రి పురస్కారాలు అందచేశారు. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన గనుల తవ్వకందారులు 5స్టార్ రేటింగ్ నుల అందుకున్న వారిలో ఉన్నారు.

డెస్క్

**సీతక్క**

రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదాలను తమ ప్రభుత్వ సరిచేసుకుంటూ వస్తోందని పంచాయతీ , గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి అనసూయ సీతక్క చెప్పారు. గత ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు కేటాయించిన 10 వేల 170 కోట్ల రూపాయలలో 5 వేల 988 కోట్ల రూపాయలు మాత్రమే విడుదల చేసి 44 శాతం నిధులను ఇతర పథకాలకు మళ్లించిందని ఆరోపించారు. హైదరాబాద్ లో మంత్రి నిన్న విలేకరులతో మాట్లాడుతూ, గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక సంఘం సిఫార్సుల ప్రకారం పంచాయతీలకు నిధులు కేటాయించలేదని చెప్పారు. స్థానిక సంస్థలకు 11 శాతం నిధులు కేటాయించి , అందులో 61 శాతం పంచాయతీలకు ఇవ్వాలన్న ఆర్థిక సంఘం సిఫార్సలను పట్టించుకోలేదని అన్నారు. మరోవంక కేంద్ర ప్రభుత్వం తెచ్చిన జీఎస్టీ విధానంతో పంచాయతీలు ఆదాయం కోల్పోతున్నాయని అన్నారు.

డెస్క్

**వర్షాలు..వరదలు**

రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో గత రాత్రి భారీ వర్షం పడింది. వర్షాలతో వాగులు , వంకలు పొంగి ప్రవహించడంతో రాకపోకలక తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో భద్రాచలంలో రెండు గంటల వ్యవధిలోనే ఆరు సెంటీమీటర్ల వర్షం కురిసిందని అధికారవర్గాలు తెలిపాయి. గద్వాల జిల్లా గట్టులో అత్యధికంగా 12.6 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. హైదరాబాద్ లో గత అర్ధరాత్రి పడిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. రహదారులు జలమయమై రాకపోకలకు అంతరాయం కలిగింది. ఈ ఉదయం

నుంచి ఓ మోస్తరు వర్షం పడుతోంది. కాగా, నాగార్జునసాగర్ జలాశయం గేట్లు ఎత్తడంతో పులిచింతలకు 2.45 క్యూసెక్కుల నీరు వస్తోంది. జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టం 175 అడుగులు కాగా, ప్రస్తుతం 167 అడుగులు వద్ద ఉంది. ఈ ప్రాజెక్టు 11 గేట్ల ద్వారా 2.30 క్యూసెక్కుల నీటిని ప్రకాశం బ్యారేజీకి వదులుతున్నారు.

డెస్క్ / పిటిసి, నల్గొండ

**వరదలు-భద్రాద్రి**

ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలకు భద్రాచలంలోని రామాలయం పరిసర ప్రాంతాల్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. అన్నదాన సత్రం , విస్తా కాంప్లెక్స్ పూర్తిగా జలమయమయ్యాయి. అశోక్‌నగర్ కాలనీ, అయ్యప్ప కాలనీ, కొత్త కాలనీలోని పలు ఇళ్లల్లోకి వర్షపు నీరు చేరింది. దుమ్ముగూడెం, చర్ల మండలలోని పలుచోట్ల వాగులు, చెరువులు పొంగి ప్రవహిస్తుండటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పలు గ్రామాలకి విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో అధికారులు మరమ్మతులు చేపట్టారు. భద్రాచలంలో నిన్న ఒక వ్యక్తి మురికి కాల్వలో కొట్టుకుపోయి మరణించాడు.

పీటీసీ...భద్రాద్రి

.....................

మధ్యమానేరు

రాజన్నసిరిసిల్ల జిల్లా మధ్యమానేరు జలాశయానికి ఈ ఉదయానికి 17.06 టీఎంసీల నీరు వచ్చి చేరిందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. జలాశయా నికి ఇప్పటి వరకు ఎల్లంపల్లి నుంచి 11.38 టీఎంసీలు, మానేరు, మూలవా గుల నుంచి 1.45 టీఎంసీలు వచ్చి చేరిందని , ఇదే సమయంలో 1.39 టీఎం సీలను వదిలిపెట్టినట్లు చెప్పారు.

పీటీసీ...రాజన్న సిరిసిల్ల

షార్

శ్రీహరికోట అంతరిక్ష పరిశోధన కేంద్రం నుంచి ఈ నెల 15వ తేదీ ఉదయం 9గంటల 17 నిమిషాలకు ఎస్ఎస్ఎల్వీ-డి3 ద్వారా ఈవోఎస్-08 శాటిలైట్ ను ప్రయోగిస్తారు. 175.5 కిలోల బరువు గల ఈ ఉపగ్రహనౌక సముద్ర ఉపరితలంపై గాలులు , తేమ, వరదలను ఎప్పటికప్పుడు గుర్తించి ఛాయాచిత్రాలను తీసి పంపుతుంది.

డెస్క్

వరంగల్ –వైద్యం

వైద్య సేవల విషయంలో రోగులకు ఇబ్బంది కలిగిస్తే సహించేది లేదని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద వైద్య సిబ్బందిని హెచ్చరించారు. వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి , ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రి, నర్సంపేట నూతన ప్రభుత్వ ఆసుపత్రి, వైద్య కళాశాల నిర్వహణపై అధికారులతో ఈ రోజు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఆసుపత్రుల నిర్వహణ , మౌలిక సదుపాయాల కల్పన, శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.

పీటీసీ..వరంగల్

**REV. PARIS OLYMPICS**

పారిస్ ఒలింపిక్స్ లో భాగంగా జావెలిన్ త్రోలో నీరజ్ చోప్రా మరోసారి చరిత్ర సృష్టించే లక్ష్యంతో నేడు బరిలోకి దిగనున్నారు. ఈ సాయంత్రం జరిగే ఒలింపిక్స్ కాంస్య పతక పోరులో భారత పురుషుల హాకీ జట్టు స్పెయిన్‌తో తలపడనుంది. పురుషుల 57 కేజీల ఫ్రీస్టైల్‌లో రెజ్లర్ అమన్ సెహ్రావత్ బరిలోకి దిగనున్నారు. మహిళా రెజ్లర్ అన్షు మహిళల 57 కిలోల ఫ్రీస్టైల్‌లో పోటీ పడతారు.

ఎన్ ఎస్ డి

**TELANGANA-MEDICAL RECRUITMENT (attn. Metro Hyderabad)**

తెలంగాణలో, హైదరాబాద్‌లోని ఉస్మానియా జనరల్ హాస్పిటల్ ( OGH), గాంధీ జనరల్ హాస్పిటల్స్ (GGH) రెండింటికీ కాంట్రాక్టు ప్రాతిపదికన 235 మంది వైద్యుల నియామకానికి

ఆరోగ్య శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రొఫెసర్లు , అసోసియేట్ ప్రొఫెసర్లు , అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సీనియర్ రెసిడెంట్ డాక్టర్లు, ట్యూటర్ల పోస్టుల భర్తీకి నియామకాలు చేపట్టనున్నట్లు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి డి.రాజనర్సింహ తెలిపారు. వాక్-ఇన్ ఇంటర్వ్యూల ద్వారా నియామకాలు జరుగుతాయి. నియామకాలు వేగవంతం చేయాలని ఆరోగ్య శాఖ మంత్రి డి.రాజనర్సింహ అధికారులను ఆదేశించారు.

ఎన్ ఎస్ డి